## గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 14-10-2022**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-10-14 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2022-10-15 | 2022-10-16 | 2022-10-17 | 2022-10-18 | 2022-10-19 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 15.0 | 20.0 | 12.0 | 15.0 | 10.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 33.2 | 33.0 | 33.4 | 33.0 | 33.3 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 22.8 | 22.6 | 23.0 | 23.3 | 23.8 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 85 | 86 | 82 | 80 | 78 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 74 | 66 | 68 | 66 | 68 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 6.0 | 8.0 | 7.0 | 7.0 | 10.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 120 | 110 | 130 | 110 | 160 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 7 | 8 | 7 | 7 | 7 |

### వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు నుంచి ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం వున్నది. గరిష్ఠ ఉష్ణోగ్రత 32-33 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 22-23 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

### సాధారణ సలహా:

రాగల అయిదు రోజులలో ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం వున్నందున ఖరీఫ్ పంటలు కోతలు కోస్తున్న రైతులు కళ్ళాల్లో వున్న ధాన్యాన్ని ప్లాస్టిక్ శీట్లతో కప్పి భద్రపరచుకోవాలి.

### ఎస్.ఎం.ఎస్. సలహా:

కందిలో మరూకా మచ్చల పురుగు నివారణగా వేప గింజల కషాయం 5 మీ.లీ. /లీ. నీటికి కలిపి పిచికారి చేయాలి.

### పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుతం వేరుశనగ కోత చేపడుతున్న రైతులు పొడి వాతావరణం ఉన్న రోజుల్లో కోత చేపట్టి కాయలను బాగా ఆరబెట్టి గింజలో తేమ శాతం 8-9 ఉండేలా చూసి ప్లాస్టిక్ గోతాలలో నిల్వ చేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • జిల్లాలో వరి నాట్లు చేపడుతున్న రైతులు తప్పనిసరిగా సుడి దోమ ఆశించకుండా ప్రతి 2 మీటర్ల ఊడ్పుకి 20 సెం.మీ. కాలి బాటలు వేసుకోవాలి. దాని వలన మొక్కలకు గాలి, వెలుతురు బాగా ప్రసరించి సుడి దోమ ఆశించే అవకాశాలు తగ్గుతాయి. • సుడి దోమ ఆశించిన పొలాలలో మురుగు నీటిని తీసి వేసి అప్పుడప్పుడు పొలాన్ని ఆరబెట్టి బ్యూప్రోఫిజిన్ 1.6 మీ.లీ. (లేక) ఇతోఫెన్ ప్రాక్స్ 2 మీ.లీ. /లీ. నీటికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేయాలి. |
| కంది | • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు కందిలో మరూకా మచ్చల పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది నివారణగా వేప గింజల కషాయం 5 మీ.లీ. /లీ. నీటికి కలిపి పిచికారి చేయాలి. |
| మైజ్ | మొక్క జొన్నలో కత్తెర పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. గొంగళి పురుగుల ఉధృతి ఎక్కువగా వుంటే ఎమమెక్టిన్ బెంజోయేట్ 5 ఎస్.బి. 0.4 మి.లీ./లీ. నీటికి (లేక) క్లోరాంత్రినిలిపోల్ 0.4 మి.లీ./లీ. నీటికి చొ.న. సుడులు (లేదా) మొవ్వు లోపలి ఆకులు తడిచేల పిచికారి చేయాలి. ఎదిగిన గొంగళి పురుగుల నివారణకు 10 కిలోల తవుడు + 2 కిలోల బెల్లం మరియు 2 కిలోల నీరు కలిపి 24 గంటల పాటు పులియ బెట్టి ఆ మిశ్రమానికి 100 గ్రా. థయోడికార్బ్ మందును కలిపి సాయంత్రం పూట సుడులు లేదా మువ్వులలో వేయాలి. |
| చెరుకుగడ | • జిల్లాలో వర్ష సూచన ఉన్నందున చెరకు పంటలో మొక్కల వరుసల మొదళ్లకు మట్టిని ఎగదోసి పంట పెరుగుదలను బట్టి జడ చుట్టు చేపట్టినట్లైతే చెరకు తోటలు వాలిపోకుండా నిలదొక్కుకొనేందుకు అవకాశం వుంటుంది. • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు మరియు కురుస్తున్న వర్షానికి దూదేకుల పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా మోనోక్రోటోఫాస్ 1.6 మీ.లీ./లీ. నీటికి చొ.న. కలిపి పంటపై పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| వంకాయలు | వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో కాయ తొలుచు పురుగు ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణకు క్లోరిపైరిఫాస్ 2 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |